

ప్రజాపక్షం/దేవరకొండ; ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏలు మందుల సామేలు, రంగారెడ్డిలు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 02 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06


# శాంతిభద్రతలకు విఘాతం కలగొద్దు

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేదు

## జిల్లా ఎస్‌పి శరత్‌చంద్ర



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో గణేష్ నవ రాత్రి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సోమవారం నల్లగొండ, నకిరేకల్ లోని పలు వినాయక మండపాలను జిల్లా ఎస్‌పి సందర్శించి,పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండప నిర్వాహకులు పోలీస్ వారి సూచనలు,సలహాలు పాటిస్తూ సహకరించాలని సూచించారు. జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకోవాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం వరకు పోలీస్ యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, పెట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు విద్యుదీకరణ జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. ప్రతి మండపాల వద్ద నిర్వాహకులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామనీ నిర్వహులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, యస్‌బి సిఐ రాము,నల్లగొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 54 మంది అర్జీదారులతో జిల్లా ఎస్‌పి నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.



# వర్షాలకు దెబ్బ తిన్న రహదారుల అంచనాలు రూపొందించాలి

## ఆర్‌అండ్‌బి అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

**ప్రజాపక్షం/నల్లగొండ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్‌అండ్‌బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. జిల్లా నుండి ఎస్ పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక,ఆర్డీవోలు,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్,పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,మున్సిపల్ కమిషనర్లు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పరిష్కారం చూపండి..


## ప్రజావాణిలో పోటెత్తిన బాధితుల ఆర్జీలు

## ప్రతి సోమవారం అదే సమస్య.. అదే ఫిర్యాదు..



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** తమ సమస్యలను పరిష్కరించండి మహా ప్రభువు అంటూ ప్రజలు, బాధితులు ప్రజావాణిలో తమ బాధను మొరపెట్టుకుంటున్నారు. ప్రజల సమస్యల పరిష్కరానికై ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభు త్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బాధితుల ఆర్జీలు పోటెత్తాయి. ప్రతివారం భూ సమస్యలు..పింఛన్లు..ఇందిరమ్మ ఇండ్లు.. ఉపాధి కల్పన కోసం తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. అయితే కొడుకులు,కూతుర్లు ఉన్న తమకు అన్నం పెట్టలేదని,తమ బాగోలు చూసుకోవడం లేదని వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వృద్ధులు సైతం ప్రజావాణిలో దరఖాస్తు చేస్తున్నారు.అయితే బాధితుల నుంచి అధికారులు దరఖాస్తు స్వీకరించిన వాటి పరిష్కారానికి రోజులు గడవడంతో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి బాధితులు రావడం జరుగుతుంది. అయితే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి మార్గం చూపాలని అధికారులను వేడుకుంటున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 99 ఫిర్యాదులను స్వీకరించారు.రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు,జిల్లా అధికారులకు 30 ఫిర్యాదులు వచ్చాయి.

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించండి**



ఉండటానికి ఇల్లు లేక గుడిసెలో నివాసం ఉంటున్నామని ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మర్రిగూడ మండలం మేటి చందాపురం (ఇందుర్తి)గ్రామానికి చెందిన జె. శివకుమార్ కలెక్టర్ ను కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలోనే జీవనం కొనసాగిస్తున్నామని చిన్న వర్షానికి గుడిసె కురుస్తుందని అధికారులు స్పందించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

**సదరం సర్టిఫికెట్ ఇప్పించాలి**



ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి కింద పడిపోవడంతో కాలు విరిగిందని తనకు వికలాంగుల సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని పెద్దవూర మండలం, పరువేదుల గ్రామానికి చెందిన ఇంద్రకంటి సోమయ్య కలెక్టర్ ని కోరారు. తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడనని ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని తనను సదరం క్యాంపుకు పంపించి, పరీక్ష చేయించి, వికలాంగుల సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ అందించాలని కోరారు.

**మా భూమి మాకు ఇప్పించండి**

తాము బతుకుదెరువు కోసం వలస పోవడం జరిగిందని దీంతో కొంతమంది తన రెండు ఎకరాలు భూమిని కబ్జా చేశారని వారి నుండి మా భూమి మాకు ఇప్పించాలని దామచర్ల మండలం వీర్ల పాలెం గ్రామానికి చెందిన మర్రెడ్డి లక్ష్మమ్మ కలెక్టర్ ను కోరారు. సర్వే నెంబర్ 106 లో ఉన్నా మా భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని తమ భూమిని తమకు ఇప్పించే ఆదుకోవాలని అధికారులను కోరారు.





## గణేశుడి ఆశీస్సులు రైతులందరిపై ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గణేష్‌ని ఆశీస్సులు రైతులందరిపై ఉండాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఉత్సవ కమిటి సభ్యులు మాడుగుల నవీన్ (వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశునికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి సభ్యులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి ఒక వరం



**ప్రజాపక్షం/మునుగోడు:** నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని ఉమ్మడి నల్లగొండ డిసిసిబి జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలానికి మంజూరైన 66 కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అధికార క్యాంపు కార్యాలయంలో సోమవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి,ఇంచార్జ్ తాహసిల్దార్ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులుపాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ఝాన్సీని కలిసిన విద్యార్థి నాయకులు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల) నూతనంగా ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన ఝాన్సీని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థి సంఘాల నాయకులు. ఈ సందర్భంగా వారు ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ పాఠశాలలో స్థానికంగా ఉంటూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లాలోని అన్ని పాఠశాలల కంటే అడ్డగూడూరు పాఠశాల ముందు వరుసలో ఉండాలని, విద్యార్థి సంఘాల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్, తరుణ్, తరాల సాయికుమార్, ఎస్ఎస్‌యు జిల్లా నాయకులు చెరుకు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ:** సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటి సారధ్యంలో ప్లకార్డులతో సిపిఎస్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు బడుగుల సైదులు మాట్లాడుతూ మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం భద్రత, భరోసాలేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పెన్షన్ ఉద్యోగుల హక్కుల అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు.




కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీంషరీఫ్, ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కేండేయ, ఓపిఎస్ ఉపాధ్యాయ మిత్రులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ సిపిఎస్ ఉపాధ్యాయులు జానకిరామ్, వేణుకుమార్, రవి, శ్రీనివాస రావు, అశోక్‌గౌడ్, ఇందిర, విజయ, సురేష్, జాని, ధర్మ, ఆదిల్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ ఇవ్వడం అభినందనీయం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పోలీసులకు సాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ ఇవ్వడం అభినందనీయమని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కోదాడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ రాంబాబు కుటుంబానికి రూ.10లక్షల సాలరీ ప్యాకెజీ ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ చెక్‌ను అందజేసి మాట్లాడారు. పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ పోలీసు సాలరీ ప్యాకెజీ అకౌంట్ ద్వారా రూ.10లక్షలు ఎస్‌బిఐ వారు ఇన్సూరెన్స్ అందించడం హర్షనీయమన్నారు. ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసటగా నిలుస్తుందన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ స్కీంను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## టిబిని గుర్తించడానికి కావలసిన పరికరం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా పరిధిలో గల చాలా మండలాల్లో టిబి వ్యాధితో బాధపడుతూ వారి ఆరోగ్యం పరిస్థితి తెలుసుకోలేక చివరి వరకు వారికి వచ్చిన వ్యాధి తెలియక వారికి వచ్చిన వ్యాధిలక్షణలు పరిశీలించుకోవడానికి ప్రభుత్వ ఉన్నత ఆరోగ్య కేంద్రాల్లో పరీక్ష పరికరాలు లేక చివరకు ప్రభుత్వ ల్యాబ్‌ల యందు పరీక్షలు చేపించుకోగా వారికి టిబి వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. అని తెలిసి చాలా వ్యవధి తర్వాత వారికి వచ్చిన వ్యాధి కి సంబంధించి మందులు తీసుకోకపోవడం వలన టిబి వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించడానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి సౌజన్యం తో 20 లక్షల రూపాయలు విలువ చేసే టిబి వ్యాధిని గుర్తించడానికి కావలసిన పరికరాన్ని ఏర్పాటు చేసి ఈ రోజు జిల్లా కలెక్టరేట్ వారి కార్యాలయం నందు టిబి వ్యాధి పరికరాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్,పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్,పౌరసరఫరాల సంస్థ మేనేజర్ హరీష్ ,నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి నారాయణ,జనరల్ సెక్రెటరీ రేపాల భద్రాద్రి రాములు,మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ వెంకటరమణ చౌదరి,గంట సంతోష్ రెడ్డి,కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ ,చిత్తనూరి పవన్ కుమార్ పాల్గొన్నారు.



## నల్ల దుస్తులతో ఉద్యోగుల నిరసన




**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించి సి.పి.ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ టిఎన్‌జిఓఎస్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల దుస్తులు దరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ టిఎన్‌జిఓఎస్ ప్రెసిడెంట్ నాగిల్లి మురళి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించి ఉద్యోగుల జీవితాంతరం భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ సంఘాలకు చెందిన జేఏసీ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ కు సంబంధించి కట్ చేసిన ఉద్యోగుల వాటా ప్రభుత్వ వాటాను గత ప్రభుత్వం నుండి జమ చేయకపోవడం దారుణం అన్నారు. జీవో నెంబర్.317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న 63 సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు జేఏసీ పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓఎస్ జిల్లా సెక్రటరీ శేఖర్ రెడ్డి,మేడి జయరాజు,కోప్పు రాంబాబు, టిజిఈ, జెఎసి కో చైర్మెన్ వెంకటేశ్వర్లు, రాజశేఖర్, తరాల పరమేష్,అలీమ్ , వెంకులు,బిక్షమయ్య,జనార్ధన్, సందీప్ రెడ్డి,చరిత రెడ్డి,అలీం,కృష్ణమూర్తి శ్రీశైలం ,ఆకునూరి లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి,కత్తుల మనోజ్ ప్రదీప్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## కామర్స్ గెస్ట్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని కెఆర్‌ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్(వాణిజ్య శాస్త్రం) అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదసరాణి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. బిసి, ఓసి అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్‌లలో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి పిహెచ్‌డి నెట్ వంటి అదనపు అర్హతలు కలిగి ఉండాలని, వీటితో పాటు బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 3వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తులు చేసుకోవాలని, 4వ తేదీ గురువారం దరఖాస్తు చేసిన అభ్యర్థులకు డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో పాటు అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో గల కొత్తబస్టాండ్ దగ్గర నుండి హైటెక్ బస్టాండ్ వెనుక భాగములో సీసీ కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ పలస మహాలక్ష్మీ మల్సూర్ గౌడ్ కోరారు. గతములో ఎంపిఎల్‌ఏడిఎస్ నిధులతో సాంక్షన్ కాబడిన సీసీ కెమెరాల ఏర్పాటుకు కలెక్టర్ ప్రోసిడింగ్ ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసినట్లు వివరించారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్నందున అంతరాష్ట్ర దొంగలు, చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## 9న పెన్షన్‌దారుల సన్నాహక సభకు మందకృష్ణ రాక



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు మండల కేంద్రంలో ఈనెల 9న జరిగే చేయూత పెన్షన్‌దా రుల సన్నాక సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఈ సభను విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ కోరారు. సోమవారం మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య, చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు,మునుగోడు మండల విహెచ్‌పిఎస్ అధ్యక్షుడు తలారి సహదేవులు, దుబ్బ విజయ్ భాస్కర్,బొంత దశరథ, ఆంజనేయులు,శివ,బోయపర్తి యాదయ్య, నరేష్, గంట కంపు రమేష్ లుపాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సతీష్ చంద్ర యాదవ్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ డివిజన్ 6 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఏం సతీష్ చంద్ర యాదవ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేశారు. ఇప్పుడు పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిఇఇ లు జీ.విట్టలేశ్వర్, ఎం శ్రీనివాస్, పీ పిచ్చయ్య, ఏఈఇ లు, డివిజన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కొత్త చట్టాలను తీసుకొస్తుందని వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. అనంతరం ఇటీవల గాయాలపాలైన కార్మికుడు అంకెపాక జానయ్యకు యూనియన్ తరుపున రూ.15వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, బీఎం.నాయుడు, మంద రాజు, గోవర్ధన్‌రెడ్డి, నసీర్, బుచ్చిబాబు, వెంకన్న, శ్రీకాంత్‌రెడ్డి, కనకమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యశోదమ్మ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/పెద్దఆడిశర్లపల్లి:** మండలంలోని మల్లాపురం మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి మాతృమూర్తి యశోదమ్మ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామవత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం యశోదమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరు వల్లపు రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్, సుధాకర్ గౌడ్,కర్నాటి రవి కుమార్, దామోదర్,రాయనబోయిన శ్రీను, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : మాజీ మంత్రి, పిసిసి సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డిని సోమవారం తుంగతుర్తిలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ పరామర్శించి ఆరోగ్యంపై, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే రాజకీయాలని, పరిచయమైన ఎదుటి వ్యక్తిని పేరుతో పిలిచి యోగక్షేమాలు అడిగే మనసున్న మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి దామోదర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుజ్జ యుగంధర్ రావు, పులుసు యాదగిరి గౌడ్, తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, సంకేపల్లి రఘునందన్ రెడ్డి పాల్గొన్నారు.



## గాంధీజీ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/చండూరు:** ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడంలో గాంధీజీ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమోఘం ,అభినందనీయమని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం సోమవారం చండూరులోని గాంధీజీ విద్యా సంస్థల్లో 21వ నెల పంపిణీ చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చండూరు తహసీల్దార్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలనే స్పష్టతతో 30 మంది పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అబినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇంచార్జీ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, శ్రీజన్ కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ , గోపి పాల్గొన్నారు.

## వైద్య సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : వైద్య సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు వడ్లకొండ నాగరాజు, కుండే బీరయ్య, పగడాల శివ, నాయకులు పోతగల నరసింహ, సుంచు రాములు, బత్తిని ఉదయ్, పి.సతీష్ , బి.భాస్కర్ యాదయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో యూరియాను సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు పాత బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేయడంతో యూరియా కొరత తీవ్రంగా నెలకొందని, ఇదే అదనుగా భావించి కొంతమంది వ్యాపారస్థులు యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, నకిరేకంటి సుదర్శన్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, దోగిపర్తి భాస్కర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, బీరప్ప, అంజయ్య, కృష్ణమాచారి, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి



**ప్రజాపక్షం/ హాలియా:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి రాంరెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, మాజీ సీఎల్పి నేత కుందూరు జానారెడ్డిలు పరామర్శించారు. జానారెడ్డికి అనుచరుడుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన గోలి రాంరెడ్డి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకోని సోమవారం మృతుడు రాంరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామ్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని రామ్ రెడ్డి కుమారుడు జగన్మోహన్ రెడ్డికి భరోసా ఇచ్చారు. వీరి వెంట మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కర్నాటి లింగారెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్, వెంకట్ రెడ్డి, కుందూరు రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షులు దేవరుప్పల ఐలయ్య, సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో జాగిల్లపురం రాజయ్య గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జాగీల్లపురం భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఇంద్రపాలకృష్ణ, కోశాధికారి జాగీల్లపురం సత్తయ్య, సహ కార్యదర్శి వినయ్ కుమార్, ప్రచార కార్యదర్శి ఇంద్రపాల గిరి,యూత్ అధ్యక్షులు జాగీల్లపురం బాలకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీను, యూత్ ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి హరికృష్ణ, సహకారదర్శి జాగిల్లపురం గణేష్, కార్యవర్గ సభ్యులు జాగిల్లపురం వెంకటేష్, హరికృష్ణ, రామకృష్ణ, ఇంద్రపాల మల్లేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం కన్వీనర్లు జీవిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, మండల ప్రధానకార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి కొండల్, కుల సంఘం సభ్యులు జాగిల్లపురం రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ ప్రథమ కుమారుడు ప్రీతమ్ జోన ఐదవ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలోని గండూరి జానకమ్మ మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, రాచకొండ కృష్ణ, ఎల్గూరి రామ్మూర్తి, షాబుద్దీన్, అరవింద్, ఉపేందర్, సాయి, రాజేష్, మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

## కళా బృందానికి టీషర్ట్‌లు పంపిణీ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని ఖుదాబక్ష్‌పల్లి గ్రామంలో కిరణ్ కళా బృందానికి టీషర్ట్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమం హువెత్తున్న లేచింది కళా బృందాల పాట,ఆటలతోనే అన్నారు. తెలంగాణ రాష్ట్రఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యవంతం చేసి న గొప్ప కళాకారులు కళా బృందం వాళ్ళు అన్నారు కళాబృందం వాళ్ల కు ఎల్లప్పుడూ నా సహాయ సహకా రాలుఉంటాయి అని కామ్రేడ్ సత్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి బూడిద సురేష్,సిపిఐ గ్రామ కార్యదర్శి మేతరి యాదయ్య ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్,సహాయకార్యదర్శి,యటయాదగిరి,పొన్నం లక్ష్మ య్య, ఎరజాలమహేందర్,పొట్టగిరి జంగిలి,వెంకన్న,సిరిసాల, రామలింగం,భట్టునాగేష్,బూడిదభూమయ్య పాల్గొన్నారు.





## విద్యార్థులకు టై, బెల్ట్స్, కార్డులు అందజేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని బోగారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయికుమార్‌గౌడ్ తన సొంత ఖర్చులతో సోమవారం టై, బెల్టులు, ఐడీ కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ముసుకు వెంకట్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ అంతటి ధనమ్మ, మల్లేశం, నాయకులు నేరటి రమేష్, మేడి ఆంజనేయులు, నేరటి సురేష్, కూనూరు నరేష్, రాజు, తెలుపునూరి నవీన్, రాంబాబు, మేడి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ప్రదర్శన



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మహాప్రదర్శన సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్దఎత్తున కార్మికులు ర్యాలీ చేపట్టారు. పని గంటల విధానంపై పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని కార్మికులు ఆరోపించారు.

## గణేష్ శోభాయాత్ర



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండల కేంద్రంలోని ముదిరాజుల బజారులో ఏర్పాటు చేసిన గణేశుని శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజులు కోలాటం నృత్యాలు చేసుకుంటూ భారీ ఎత్తున గణేష్ ని ఊరేగింపు నిర్వహించిన అనంతరం పూజ సామాగ్రి వస్తలను వేలంపాట వేశారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో గణేష్ నిమజ్జనాన్ని చేశారు.

## మోతిలాల్ నాయక్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం, పెద్ద తండాలో ఇటీవల కాలుకి గాయం జరిగి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు భూక్య మోతీలాల్ నాయక్‌ను సోమవారం మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు.



# యూరియా కోసం బారులు... దొరకక తిప్పలు!





**ప్రజాపక్షం/ హాలియా:** యూరియా కోసం రైతులకు నిత్యం తిప్పలు తప్పడం లేదు. యూరియా కొరత కొంత నిజమే అయినప్పటికీ కృత్రిమ కొరత కూడా కొంత తోడు కావడంతో రైతుల్లో తెలియని ఆందోళన నెలకొంది. రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ కొంత అధికారుల నిర్లక్ష్యం తోడవ్వడంతో యూరియా కొరత తీవ్రతకు కారణం అవుతుంది. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో సరైన ప్రణాళిక లేక చేసిన తప్పిదాలు ప్రధాన కారణమని చెబుతున్నారు. ఆదివారం రాత్రి కొత్తపల్లి సొసైటీ కి సుమారు 40 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేశారు. విషయం తెలుసుకున్న రైతులు ఆదివారం ఉదయం నుంచే పెద్ద ఎత్తున జమయ్యారు. కొత్తపల్లి సొసైటీ వద్దకు పెద్ద ఎత్తున రైతులు యూరియా కోసం బారులు తీరిన సంగతి తెలుసుకున్న హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ లు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ఎటువంటి ఘర్షణలు జరగకుండా పటిష్ట బందోబస్తు చేపట్టారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ప్రాథమిక సహకార సంఘం వద్ద యూరియా కొరకు రైతులు సోమవారం బారులు తీరారు. పోలీసుల బందోబస్తు మధ్య యూరియా ఒక్క రైతుకు రెండు బస్తాలు ఇవ్వడం పట్ల పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యూరియా కొరత లేకుండా సరిపడ యూరియా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



01మునగాల03,04

ప్రజాపక్షం/కోదాడ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి యూరియా కొరత విపరీతంగా ఏర్పడిందని అన్నదాతల అరిగోసలు ఎవరు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘాల ఎదుట యూరియా కోసం రైతులు ఆగచాట్ల తీరుమారలేదని... పక్షం రోజుల నుండి నిత్యం రైతులు యూరియా కోసం అనేక అవస్థలు పడుతున్నప్పటికీ అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని అటువైపు కన్నేతి చూడటంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతన్నలు పగలు, రాత్రిళ్ల తేడాలు లేకుండా కాపాలకాస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు పొలాలకు వెళ్ళకుండా యూరియా కోసం బారులు తీరుతున్న ఒక్క బస్తా యూరియా కూడా దొరకని పరిస్థితులు ఉండడంతో రైతున్న తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.ఈ కార్యక్రమంలో రైతులు అబ్బయ్య ప్రభాకర్, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం

**ప్రజాపక్షం/గుండాల;** ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని ఆశా కార్యకర్తల మండల జేఏసి నాయకురాలు శోభ అన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కారినికై సోమవారం ఆశా కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నాయకురాలు శోభ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఆశా కార్యకర్తల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత,పెండింగ్ వేతనాల చెల్లింపు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని నేటికి వారి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం



ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమ సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటాలు ఆగవని ఆమే తెలిపారు. అరెస్టు అయిన వారిలో సుజాత, రమా, రేణుక, ఐలమ్మ, నజ్మా, సరిత, కలమ్మ, జయలక్ష్మి , సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వి మార్బుల్స్ సైదులు ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో ఎస్‌పిఎల్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్‌ను వద్ద ఆదివారం రాత్రి ఎస్‌వి మార్బుల్స్, గ్రానైట్ యజమాని పాల్వాయి సైదులు అంజలి దంపతుల ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి సైదులు అంజలి దంపతులను ఎస్‌పిఎల్ క్రికెట్ టీం శ్రీ గణేష్ ఉత్సవ సమితి



సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు మురళి, చారి, కొర్ర నాగరాజునాయక్, మల్లేష్, యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సెక్రటరీ యూనియన్ మండల అధ్యక్షుడిగా సాయికుమార్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం తుర్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నిక నిర్వహించారు. సెక్రటరీ యూనియన్ మండల అధ్యక్షులుగా మారగొని సాయికుమార్ గౌడ్ (బద్దు తండ), ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అల్తాఫ్ (బాబు నాయక్ తండ), ఉపాధ్యక్షురాలుగా పరీషా శైలజ, (యం. తుర్కపల్లి), ఉపాధ్యక్షుడు కిష్టపాటి సందీప్ రెడ్డి (కోనాపూర్), కోశాధికారి దన్సీరామ్ కొండయ్య (చొక్లా తండ), గౌరవ అధ్యక్షులు బొల్లారం నరసింహ (దయ్యం బండ తండా), సంయుక్త కార్యదర్శిలుగా ముక్కెర్ల వెంకటేష్ (మాదాపూర్), అజ్మీర సురేష్ (ధర్మారం) సలహాదారులు కొమిరిశెట్టి బాలరాజు (గోపాల్పూర్), కూరెల్ల నాగరాజు (ముల్కలపల్లి) ఎనున్నున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గీతా రెడ్డి, మండల పంచాయతీ అధికారి దంతూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సాధనకు సంతకాల సేకరణ




**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో సోమవారం సంతకాల సేకరణ చేపట్టార. ఈ సందర్భంగా నియోజవకర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షుడు పోతరాజు శంకరయ్య, అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.చాంద్, ఎర్ర రమేష్‌గౌడ్, వర్కాల గోపాల్‌లు మాట్లాడుతూ సంతకాల సేకరణలో మండల ప్రజలు, విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారని అన్నారు. ప్రతి ఒక్కరి నోట రామన్నపేట నియోజకవర్గం కావాలని, సాధించుకోవాలనే తపన ఉందన్నారు. కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య, మధుకర్‌రెడ్డి, పరిటాల వరి, గంగాపురం యాదయ్య, కృష్ణ, బందెల అశోక్, కన్నెగంటి వెంకటేశ్వరాచారి, బత్తుల సత్తయ్య, యాదాసు లక్ష్మణ్, ప్రసాద్, యాదగిరి, శంకర్, మాధవరెడ్డి, శంకరయ్య, రవీందర్, నర్సింహాచారి, ఇమామ్, మల్లేష్, భిక్షం, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీటీసీఈఏ రాష్ట అధ్యక్షుడు మంకెన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాహత్‌ఖానం, అధ్యాపకులు కిషన్, సునీత, అనిత, శ్రీను, బ్రహ్మం, సురేష్, శ్రీదేవి, రాంబాబు, వెంకటేశ్వర్‌రావు, కృష్ణయ్య, చిన్నబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మి , నీలిమా, రవీంద్రరావు, కరుణాకర్‌రావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం కుట్రలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్** : కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ కెసిఆర్‌ను,హరీష్ రావును బదనాం చేయాలని చూస్తుందని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా సోమవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం గడియారం సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాలే శరణ్య రెడ్డి,రేగట్టే మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: తెలంగాణ రైతుల సాగు నీటి కష్టాలు తీర్చేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలతో మాజీ సీఎం కేసీఆర్‌పై నిందలు మోపి కేసులను నమోదు చేస్తే సహించమని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. సోమవారం బీఆర్‌ఎస్ శ్రేణులు పట్టణలంంఓని రెడ్డికాలనీ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలి నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునచారి, మోసిన్‌అలీ, యూసుఫ్, హాతీరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, బాలాజీనాయక్, ఎండి.షోయబ్, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ హాలియా**: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ దానిపై సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తూ బారాస ఆధ్వర్యంలో హాలియా లో ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సోమవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు తరలివచ్చి హాలియాలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, కేతావత్ బిక్ష నాయక్, వడ్డే సతీష్ రెడ్డి, సురభి రాంబాబు, సుందర్ రెడ్డి, పిడిగం నాగయ్య,నల్లగొండ సుధాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ జానయ్య, రవి నాయక్, సైదాచారి, అనుముల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యతిరేకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రాంతీయ పార్టీలను అణగదొక్కడానికి ఈ చర్యలు చేపడుతున్నాయని ఆరోపించారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహా



నికి గోదావరి జలాలతో జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జ యుగేందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, కల్లెట్లపల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్ ):** ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ తలపించే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రసన్నరాజు ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** అపర భగీరథుడు కేసీఆర్, కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి విష ప్రచారం చేసి, ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు కుట్రలు చేస్తున్నారని దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.



**ప్రజాపక్షం/ వేములపల్లి:** అసెంబ్లీలో ఒక్క హరీష్ రావుకు సమాధానం చెప్పలేని కాంగ్రెస్ పెద్దలు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పారిపోవడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్,కాట్రగడ్డ రాజగోపాల్, తంగేళ్ల సైదిరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా దర్యాప్తు చేయడానికి సిబిఐకి కేసు అప్పగించాలని నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డిండి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం



లోని రాజీవ్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, తిరుపతయ్య, లింగమయ్య, జైపాల్, సురేష్, రషీద్, ఐలేష్, బాసిద్, శ్రీశైలం, మొయినోద్దీన్, లక్ష్మయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలపై యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నార్కెట్ పల్లి పట్టణంలో 9వ వార్డ్ శ్రీ కృష్ణ యుత్ ఆధ్వర్యంలో గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో నార్కట్‌పల్లి మండలం మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ , నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ , బెల్లి సత్తయ్య, పాల్గొన్నారు.

మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు అర్చనలు అనంతరం కాలనీలోని అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సన్సన్ కాలనీ ప్రెసిడెంట్ కొప్పురామ్, నక్షత్ర టవర్స్, శివ సాయి టవర్స్ గణపతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కె షేర్ ఖాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేతికి గాయం అయింది. విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి వారి ఇంటికి వచ్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, చందుపట్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ భల్గూరి మధుసూదన్ రెడ్డి, నాయకులు సాబన్కార్ వెంకటేష్, పడాల వెంకటేశ్వర్లు, బోడపట్ల కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చుక్క పద్మయ్య, చింతల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపాలకు విరాళం



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండలం అరూరు గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ స్నేహ యూత్ సభ్యులకు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి రూ.5000 విరాళం అందజేశారు. గ్రామంలో రజక వాడలో రజక సంఘం కమిటీ సభ్యులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.5000 రజక సంఘం మాజీ అధ్యక్షులు బాసాని యాదగిరికి విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మహిపాల్ రెడ్డి, రజక సంఘం సభ్యులు సంఘం ఉపాధ్యక్షులు బాసాని శ్రీనివాస్, పోలేపాక నరసింహ, రెబ్బాస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. రజక సంఘం సభ్యులు మరియు స్నేహ యూత్ సభ్యులు మీడియా ద్వారా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్‌ఎఫ్‌ఐ కలెక్టరేట్ ముట్టడి



**ప్రజాపక్షం/దేవరకొండ;** హలో విద్యార్థి ఛలో కలెక్టరేట్ పేరుతో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు. ఇంటర్ మీడియట్ విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ రూ. 8150 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, సరైన సమయానికి స్కాలర్ షిప్‌లు, రియంబర్స్మెంట్‌లు రాక విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి నెలకొందని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని తదితర డిమాండ్లతో ముట్టడి నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, రాజేష్, రోహిత్, అఖిల్, రామలింగం, అనిల్, శివరాం, మునేష్, ప్రశాంత్, శివ, తిరుమలేష్, మహేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుకు మరమ్మతులు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం డిండి రోడ్డు గన్నెర్లపల్లి గేటు వద్ద మొయిన్ రోడ్డు గుంతలుగా ఉండడంతో బండమీది తండా యువకులు సోమవారం ఇసుక, కంకర, సిమెంట్‌తో గుంతలు పడిన రోడ్డును మరమ్మతులు చేశారు. యువకులు గుంతను పూడుస్తున్న సమయంలో అటుగా వెళుతున్న పోలీసు సిబ్బంది యువకులు చేస్తున్న సేవలను చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సిద్దు, కాజా, మహేష్, చరణ్, రాహుల్, చరణ్, పోలీస్ సిబ్బంది సుధాకర్, మహేష్; సేవ్య తదితరుల ఉన్నారు.



# ఆర్‌టిసి పరిరక్షణకు పోరాటమే మార్గం

## -ఎంప్లాయిస్ యూనియన్ సభలో దండి సురేష్




**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర రోడ్డ రవాణా సంస్థ ఒక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందని అస్తిత్వమే ప్రమాదంలో పడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఆర్టిసి పరిరక్షణకు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి ప్రైవేటీకరణ దిశగా ఆలోచన చేయడం శోచనీయమన్నారు. ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కమిటీ సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. పిల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో క్రమేపి ప్రైవేటీకరణకు అవకాశం కల్పిస్తుందని ఇప్పటికే కొన్ని డిపోలను ప్రైవేటు సంస్థలకు అప్పగించారన్నారు. ఆర్టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఆ ఊసెత్తడం లేదని, ఆర్టిసి కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు, డిఏ, ఇతర ఆర్థిక విషయాలకు సంబంధించి ప్రభుత్వం తక్షణం పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టిసిలో ఎన్నడులేనివిధంగా వేధింపుల పర్వం ప్రారంభమైందని కార్మికులను వేధిస్తే సహించబోమన్నారు. ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బివిరెడ్డి, డిపో అధ్యక్షులు జగన్నాథం, కార్యదర్శి బుచ్చిబాబు, డిపో ఛైర్మన్ సిహెచ్ రమేష్, డిపో కోశాధికారి వెంకన్న, నాయకులు ఆదిలక్ష్మి, సుల్తానా, రమాదేవి, నాగమణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దండి సురేష్‌ను ఘనంగా సన్మానించారు.

# పల్లె ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ఆవేదన





**ప్రజాపక్షం/కొణిజర్ల:** తుఫానుల తర్వాత పల్లెల్లో పారిశుధ్య లోపం ప్రబలి, డెంగ్యూ, మలేరియా, పాముకాటు వంటి ప్రమాదకర వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి మండిపడ్డారు. కొణిజర్ల మండలం పెద్దగోపతి, కొణిజర్ల ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యం అందక ఎందరో పేదలు అనారోగ్యంతో మృతి చెందుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రస్తుత ఆరోగ్య కేంద్రాల్లో 24గంటల వైద్యసేవలు తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది అవసరమైన మందులు, మెరుగైన ఆసుపత్రి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆమె డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు కిలారు మాధవరావు, బానోత్ వెంకన్న, ఖాదర్‌బాబు, భూక్యా వీరన్న, రాజ్‌కుమార్, ప్రసాదరావు, కె. నాగేశ్వరరావు, సుధాకర్, బండారు బ్రహ్మం, కృష్ణ, దొడ్డా సురేష్, ఉసికల చిరంజీవి, నాగయ్య, కె. వెంకటేశ్వర్లు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## - టిజిఇ జెఎసి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ .. జెసికి వినతి





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం/పాల్వంచ :** ప్రభుత్వ ఉద్యోగులకు నష్టాన్ని తెచ్చిపెట్టే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇందుకోసం ప్రజాప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపాలని టిజి ఇ జేఏసి ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని సోమవారం పాల్వంచ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కార్యదర్శి వెంకట పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2 లక్షల మంది ఉద్యోగులు ఈ సిపిఎస్ విధానంలో కొనసాగుతున్నారని, అటు ఉద్యోగుల, ప్రభుత్వ ధనం మొత్తం షేర్ మార్కెట్‌కు తరలించి ఇరు పక్షాలకు నష్టాన్ని చేకూరుస్తున్నారని, ఇప్పటికైనా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 30 నుండి 35 సం. పాటు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన తర్వాత ఎలాంటి భద్రత లేకుండా బ్రతుకులు ఈడ్చాల్సి వస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల మంది ఉద్యోగుల చిరకాల వాంఛ అయిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఇజెఏసి భాగస్వామ్య సంఘాలైన టిజిఓ, టిఎన్‌జిఓ, పిఆర్‌టియూ, యూటిఎఫ్, సిపిఎస్ యూనియన్, టిజిటిటిఎఫ్, టిఎస్‌టిటిఎఫ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్, డ్రైవర్ల సంఘం, రెవెన్యూ సంఘం,టిజివిఎఫ్ 711 అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలి



**ప్రజాపక్షం/కల్లూరు:** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా కార్మికులకు నెలకు 10,000 వేతనం ఇస్తానన్న హామీని అమలు పరచాలని 2023 అక్టోబర్ నుండి అల్పాహార బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తరగతి విద్యార్థిని బట్టి కాకుండా ప్రతి విద్యార్థికి మెను చార్జ్ 25 రూపాయలు చెల్లించాలని, ప్రతి కార్మికునికి 12 నెలల వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను జమ చేయాలని కార్మికులకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి దామాల దయాకర్ రావు అధ్యక్షురాలు పాగా సత్యవతి కార్యదర్శి రమాదేవి ధనమ్మ సుజాత మేరమ్మ సుశీల తో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందించారు.

# నేడు కోదాడకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాక



**ప్రజాపక్షం/కోదాడ:** నీటిపారుదలశాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి సోమవారం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కోదాడలోని రూ.5.15 కోట్లతో కోదాడ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన, రూ.54 కోట్లతో కోదాడలో రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన, అదే విధంగా చిలుకూరు మండలం సీతారాంపురం నుండి ఎన్‌హెచ్167 మెయిన్‌రోడ్డు నుండి యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థలం వరకు అప్రోచ్ డబుల్ బిటిరోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో దేవేందర్‌కు గ్రామ పంచాయతీ జేఏసి నాయకులు పరశురాములు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి, గ్రీన్ చానెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పంచాయతీ సిబ్బందికి కూడా రెండవ పీఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, జీవో నెం. 51ని సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పాత కేటగిరిలను కొనసాగించాలని అన్నారు. ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ , గిరిబాబు, మహేష్, వెంకటయ్య, సోమయ్య పాల్గొన్నారు.

# నేటి నుండి పవిత్రోత్సవాలు

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఈరోజు నుంచి శుక్ర వారం వరకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా నేడు మొదటి రోజు విష్వక్సేన పూజ, అఖండ స్థాపన, బుధవారం హోమ నిర్వహణ, 360 రకాల నైవిద్యాలతో సమర్పణ, గురువారం పవిత్రాధివాసం, పవిత్రారోపణ శుక్రవారం పూర్ణాహుతి, లక్ష్మీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లుగా తెలిపారు. అర్చకులు, ధర్మకర్తల లోపములు, ఆరాధన, నైవేద్యముల లోప నివారణను పవిత్రత చేకూర్చే ఉత్సవమే పవిత్రోత్సవం అని వారు తెలిపారు. దేవాలయాలలో అరుదుగా నిర్వహించే ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# 19న ఒక రోజు జాతీయ సదస్సు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఈనెల 19న మహాకవి దాశరధి పురస్కార గ్రహీత, పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సాహిత్యం సమాలోచనం అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సును తెలంగాణ సాహిత్య అకాడమి సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు, సదస్సు అధ్యక్షులు రాహత్‌ఖానం అన్నారు. సోమవారం ఆమె సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఇలాంటి సదస్సులను కళాశాలలో నిర్వహించడం హర్షణీయమన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందించడానికి సాహిత్యం పట్ల ఆసక్తిని కలిగించడానికి ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. కార్యక్రమంలో తండు కృష్ణకౌండిన్య, పి.వెంకటేశ్వర్‌రావు, చిన్నబాబు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో ఆటపాటల ద్వారా విద్య



**ప్రజాపక్షం/వేములపల్లి :** మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు. సోమవారం మండలంలోని సల్కునూరు గ్రామంలో 1 2 అంగన్వాడి కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటపాటల ద్వారా పిల్లలకు విద్యను అందిస్తూ యూకేజీ ఎల్కేజీ పాఠాలు నేర్పిస్తారని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న సూపర్వైజర్ రజిని అంగన్వాడీ టీచర్స్ సంజాత, జ్యోతి, ఆయా సత్యవతి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.